# అప్పుకోసం-అగచాట్లు ★

రచన :
శ్రీ ఎమ్. ఆర్. నారాయణరావు

ఆరోజు మా కాంతం విచిత్ర ప్రవర్తన నాకు చాల ఆశ్చర్యాన్ని కలిగించింది. రాత్రిభోజనం చేశాక తమలపాకులు నమలుతూ ఉదయం నించి జరిగిన విషయాలు నెమరవేసుకుంటు న్నాను. రోజు ఆఫీసుకైనా "కొంచెం ఆగండి" అని అరచే కాంతం అరగంట ముందుగానే వంటపూర్తిచేసింది. సాయంత్రం ఆఫీసు వర్కు ఆలస్యమై 7 గం॥లకి వచ్చినా అరగంట లేటుకీ ఆడిపోసే కాంతం కిక్కురుమనలేదు. సరిగదా రోజుతప్పని సరిగా తేవలసిన పూటతేకపోయినా పల్లెత్తు మాటాడలేదు. వీటికికారణం ఎంతాలోచించినా బోధపడక కాంతాన్నే అడుగుదామనుకొంటుండగా ఆమె వచ్చింది.

"కాంతం! ఇవాళేంటి విశేషం" అన్నాను

"ఇవాళ విశేషమేంలేదు! రేపే" అన్నది.

రేపైనా విశేషమేమీ లేదే అని ఆలోచించి "ఆం నాకు తెలుసులే! రేపు నెలాఖరు కదూ! రెండుమూడు రోజుల్లో మన జీతాలందుతాయి. అంతేనా" అన్నాను నవ్వుతూ.

"ఊహు" తల అడ్డంగాతిప్పింది:

నా ఆశ్చర్యాని కంతులేదు. కొంచెంబుర్రకి పని కల్పించి "ఓహో! అదా! నువ్వుమెట్టింటికి వచ్చిన రోజుకదూ రేపు" అన్నాను.

"అదీకాదు" నాకుబలే కోపమొచ్చింది "కాదు. కాదనక పోతే నువ్వే చెప్పరాదూ" అన్నాను చిరుకోపాన్ని ప్రదర్శిస్తూ.

ఆమె చిత్తయిపోయి "అంతకోపమవుతే ఎలాగండి! శాంతంగా వినండి. రేపు...మన రత్నం పుట్టినరోజు" అంది ముసిముసి నవ్వులు నవ్వుతూ.

నాకు సంగతంతా అర్థమైపోయింది. మా రత్నానికి రేపటితో 3 ఏళ్లు నిండుతాయి. చాలరోజులబట్టిరత్నం తల్లి మెడలో నెక్లెసు లాగుతూ మారాం చేస్తుంటే నన్నొక చిన్న Necklace కొనమని సిఫారసుచేసింది. ఇవాళ, రేపు అని వాయిదాలు వేస్తూ ఆఖరికి పుట్టిన రోజు నాడుకొంటానని అన్నాను. ఆగడవు రేపటితో సరి అని జ్ఞాపకం చేస్తున్నదని గ్రహించి తలూపుతూ మంచం మీదకు చేరాను.

రేపటి కర్తవ్యమేమిటి? నెక్లెసు లేకపోతే నామాటమీద ఇంక సుతరామూ గౌరవముంచదు. కాని నెక్లెసు కొనడమంటే మాటలా! ఎంత చిన్నది కొందామన్నా ఒక 50 రూపాయలుండాలి. మెయిన్‌రోడ్డులోని బంగారం షాపువాడు నాకు పరిచయస్థుడే! ఎలాగో ఒకలాగు, నాలుగైదు రోజుల్లో డబ్బిచ్చేస్తానని అతనిదగ్గరే తేవాలి అని ఆలోచిస్తుండగా తెలియకుండానే నాకునిద్ర పట్టింది.

మరునాడుదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని కాఫీకోసం ఎదురు చూస్తుంటే ఉప్మాప్లేటుతో హాజరయ్యింది. సంగతి తెలిసిన నేను చిరునవ్వుతోనే పూర్తిచేసి కాఫీ సేవించి బయలుదేర బోతుంటే "ఏమండీ" అని కాంతం పిలిచింది. కాని ఏమనుకుందో వెంటనే ఇంట్లోకి పారిపోయింది. నాకీ [illegible]

అంతర్యం తెలుసు కాబట్టి ఏమీ అనకుండా బంగారయ్య షాపుకి బయలుదేరాను.

మెయిన్‌రోడ్ లోని షాపు చేరగానే "ఓహో! పంతులుగారుదయాన్నే పనికట్టుక వచ్చారు. ఏదో విశేషముందన్న మాటే" అంటూ ఒక కుఱ్ఱాడిని రెండు టీలు తెమ్మని కేకేశాడు బంగారయ్య. వాడు తెచ్చిన టీని మెల్లిగా చప్పరిస్తూ "ఏంవోయ్ వ్యాపారం బాగాసాగుతోందా" అన్నాను వచ్చినపనికి ఉపోద్ఘాతంగా. బంగారయ్య "ఏదో మీదయ వల్ల, ఇంతకీ తమరు వచ్చినపని..." అని నసిగాడు "ఆఁమరేంలేదు. మీషాపులో చిన్న సైజు నెక్లెసులు-అంటే 50, 60 రూపాయల లోపువున్నాయా" అని ప్రశ్నించాను లేకేం బాబూ! మీఇష్టమొచ్చింది ఎంచుకోండి అని ఒక అరడజను నెక్లెసు పెట్టెలు తెచ్చి నాముందు పడేశాడు.

నేనరగంటఎంచి ఒక పొళ్లనెక్లసు select చేశాను. ధర అడిగేసరికి "నిజానికి 55 రూపాయలేకాని మీకైతే 5 తగ్గించి ఇస్తాను" అన్నాడు గొప్ప ఉదారస్వభావుడిలాగ, అదే మరొకపుడైతే 40 రూ॥కి బేరమాడుదును గాని అప్పుడరువు కాబట్టి మెల్లగా "బంగారయ్యా! నువ్వుచెప్పినధర కాదంటానా? కాని నాసంగతిచూడు. నెలకు 150రూ॥ తెచ్చుకుంటున్నా ఇంట్లోచాలడం లేదు. ఈ నెలమరీ ఇబ్బందిగా ఉంది. అందులో నెలాఖరురోజులు నాల్గురోజు లాగావంటే నీడబ్బు నీకిచ్చేస్తా. ఏమంటావ్? అన్నాను.

"మీలాటి వాళ్లకికాక మరెవరికి అరువిస్తాం బాబూ! కాని చూశారూ ఈమధ్య అరువులవల్లే షాపుదివాలా తీసేటం పనియింది అప్పటినుంచి అరువివ్వకూడదని ఒట్టుపెట్టుకొన్నా! ఇంతెందుకు?—మొన్న మా అల్లుడర్జంటుగా పిల్లకి పట్టీలు కావాలంటే ముందు డబ్బిమ్మని నిలదీశా అన్నాడు బంగారయ్య. నాఆశలడుగంటి పోయాయి. హీనస్వరంతో "వస్తా" నంటూ బయటపడ్డాను.

ఇకనేంచేయాలి? ఎక్కడో అప్పు తెచ్చి వాడి ఎదాన్నిగొట్టి వస్తువు కొనిపోవాలి. అనుకొనేసరికి గోపాలం తళుక్కున మెరిసాడు. నెలాఖరు రోజులైనా వాడిదగ్గర నిలువడబ్బెపుడూ ఉంటుంది. అందులోనూ వాడు బ్రహ్మచారి. కాబట్టి నాప్రయత్నం ఫలించవచ్చుననే ఆశతో బయలుదేరాను.

గోపాలం ఇంటిబయటే కనిపించాడు. ఎక్కడికో బయలుదేర బోతున్నట్టున్నాడు. నన్ను చూచాడో లేదో అని "ఏంరోయ్! ఎక్కడికిలాగ బయలుదేరావ్" అన్నాను. వాడిబ్బందిగా మొహంపెట్టి "నీలాగేరా" అన్నాడు. నాగుండె గతుక్కుమంది. కొంపదీసి వీడూ నాలాగే అప్పుకి బయలుదేర లేదుకదా అనుకొని "ఐతేపద! కలిసేవెళదాం" అంటూ Reading Room వైపు దారితీశాను. గోపాలం విధిలేనట్లు నావెంట వస్తున్నాడు.

"ఒరే ఇవాళ నెలాఖరు కదురా" అన్నాను ఉండుండి. "అవునురోయ్! రేపే ఆఫీసరుగారు తణిఖీకి వస్తారనమాట! బాగాజ్ఞాపకం చేశావురా" అన్నాడు కాని నాఉద్దేశం గ్రహించలేక పోయాడు.

"ఈతణిఖీ ఒకటిమన ప్రాణాల మీదికి"

"అవునురా! మనజీతాలుగూడ తణిఖీ తరవాతే ముట్టుతాయట! ఎంతనిజమో."

"నూటికి నూరుపాళ్లునిజం. అసలే నెలా ఖరురోజులు. నీకు తెలియని దేముంది? చేతిలో రాగికాసీలేదు. దానికితోడు మామేనత్త వాళ్లొచ్చి దిష్ఠవేశారు. ఇంటావిడ చూస్తేమంచ మెక్కింది. ఇవాళ చూస్తే 103'' ఉంది అన్నాను నాకోతలకి నేనే ఆశ్చర్యపోతూ.

"అరె! ఇంతవరకూ ఉపేక్షచేశావేం వెంటనే డాక్టరును పిలిపించక" ఏమీఎరగ నట్లన్నాడు గోపాలం.

"డాక్టర్లు ఊరికే ఉన్నారురా రాడానికి! 15 రోజులు చేతిలో పెట్టాలి ముందుగా" అన్నాను.

"ఏడ్చినట్టే ఉంది తెలివి! ఎక్కడైనా ఆమాత్రం అప్పు పుట్టించలేక పోయావ్?"

నాకు చెడ్డకోపం వచ్చింది, కాని నిగ్రహించుకొని "అదే ఏదైనా సహాయం చేయగలవని వచ్చా" నన్నాను అసలు విషయాన్ని బయట పెడుతూ.

"అయామ్‌సారీ బ్రదర్! అరగంటక్రితమే ఆనందరావుకి అత్యవసరమంటే ఉన్నదూర్చి ఇచ్చేశాను. ఏమీఅనుకోక పోతే కొంత సాయం చేయగలను. డాక్టర్ మోహనరావు నాప్రియ స్నేహితుడు నామాట కాదనడు.

TEL: "SANTHA" TIRUCHY FACTORY: TIRUCHY



V. P. N.

ఒరిజినల్

శాంతా వజ్రములు

(రిజిస్టరు నెం: 7493)

రాయల్ స్టార్ వజ్రములు

(రిజిస్టర్డు నెం: 7494)

Prop: V. P. నరసిమ్మలు నాయుడు

షరాపు వ్యాపారము

పెద్దబజారు, : : తిరుచిరాప్పళ్ళి_8.

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును.

ఆయనతో నీసంగతిచెప్పి సర్దు బాటుచేస్తా. ఫీజు జీతం అందేక ఇవ్వచ్చు'' అన్నాడు.

నాకుపచ్చి వెలంకాయ గొంతున పడ్డది. కాని వెంటనే ''డాక్టరుకంటే సరిపోయింది. ఒక 25 రూపాయల మందు Prescribe చేస్తా ఏంచేస్తాం? అందుకే నిన్నింత అడుగుతున్నాను'' అన్నాను.

''దానికీ బాధలేదురా! Bhanu Medical Stores లోమాఖాతా ఉంది. ఈచీటిచూపించావంటే నీక్కావలసిన మందిస్తాడు'' అని ఒక చీటి రాసిచ్చాడు. నామోహం మాడిపోయింది. గత్యంతరం లేక చీటి పుచ్చుకొని కనుమరుగు కాగానే కసిదీరా చింపికాలువలో పారేశా! ఏదిగతీ నాకు – అనుకుంటుంటే నా మెదడులో ఒక్క మెరపు మెరసింది ఎదురుగా వస్తున్న సరోజని వాళ్లమ్మని చూడగానే!

వాళ్లు దగ్గరికిరాగానే ''ఏమండీ బామ్మగారూ కులాసాయేనా'' అంటూ మాటల్లోకి దింపాను. ఆమె కొడుకు రామం ఒకప్పుడు నాక్లాసుమేటు. ఆమెను ''బామ్మా'' అంటూ చనువుగా ఉండేవాడిని ఇప్పుడువాడు గుంటూరులో మామగారింట్లో చదువు కుంటున్నాడు. నేను ఆఫీసువర్కు మీద కమాన్ వెళ్లినపుడంతా (గుంటూరుకి) వాడి సమాచారం ఇక్కడికి చేరవేస్తూ ఉండేవాడిని.

మాటల్లో సరోజ ''ఈమధ్య కమాన్ వెళ్లురా'' అన్నది. నేను సమయం చిక్కిందని' ''ఆఁఆఁ మీవాడిని చూశాను. పరీక్షలు బాగా రాశాడట! 4, 5 రోజుల్లో వచ్చేస్తాడట! అక్కడేదో చిల్లరబాకీలు తీర్చడానికి, ప్రయాణపుఖర్చులకీ ఒక 50 రూ పంపమన్నాడు. నేను మళ్లారేపు కేంపుకెళ్తున్నా గాబట్టి ఆడబ్బిచ్చారంటే మీకు మనియార్డరు ఖర్చులేకుండా ఇచ్చివస్తాను'' అన్నాను గుక్కత్రిప్పుకోకుండా సరోజని ఎంతసేపునించి నవ్వాపుకుంటున్నదో ఫకాలున నవ్వింది. నేను కళ్లు పెద్దవిచేసి ఆశ్చర్యంగా చూస్తుంటే బామ్మగారు చిరునవ్వుతో ''ఎప్పుడు వెళ్లావు నాయనా? నెలరోజుల క్రిందటి సంగతా'' అని అడిగింది.

నేనెక్కడికీ వెళ్లలేదని తెలిసి పోయిందేమో అనుకున్నా కాని వాళ్లుకూడ డబాయిస్తున్నారేమో అనే మొండి ధైర్యంతో ''ఏదీ రెండు మూడు రోజులుకాలే'' దన్నాను. దీంతో బామ్మగారు కూడా నవ్వుతూ ''వాడు వచ్చి 2 వారాలుదాటింది నాయనా నువ్వింకా కలుసుకోలేదు కాబోలు'' అని ఇల్లుదగ్గర పడటంవల్ల ''రామం అని పిలిచింది. కాని వస్తున్నరామం మాటలుగాని ఆమె పిలుపుగాని నాకు వినిపించలేదు. కాళ్లకింద భూమి నన్ను చేర్చుకొన్నా ఆకాశం ఎత్తుకపోయినా బాగుకొని పించింది. ఛీ! చిరకాలస్నేహితుని ముందు తీరని పరాభవం దించిన తల ఎత్తకుండా తలవెనక్కి తిప్పకుండా బయట పడ్డాను.

ఇంక నెక్లెసు కొనక సలాంకొట్టి ఇంటికి పోదామను కొంటుంటె ప్లీడరుగారి తోటమాలి రంగయ్య కనిపించి నాపాత బాకీ 10 రూపాయలు చేతబెట్టాడు కృతజ్ఞత తెలుపుతూ.

నేను గుడ్డికన్నా మెల్లనయం అనుకుంటూ ఆడబ్బుతో పాపకి రెండుఫ్రాకులు, 1 రూపాయి మిఠాయి కొని ఇల్లుచేరే సరికి నాసతీ తిలకం పాపనెత్తుకొని ప్రత్యక్షమైంది.

పాపను చూడగానే నేను నోటమాట రాకుండా నిలిచిపోయాను. ఎంచేతంటే నేనే నెక్లెసుకి అరడజను మధ్య మాపాపకి ఎంచానో, ఏనెక్లెసు కొనడానికి డబ్బుక్కై ఇన్ని అపజయాలకు అవమానాలకు గురి అయ్యానో ఆనెక్లెసు - ఆరాళ్ల నెక్లెసు మాపాప మెడలో నన్ను వెక్కిరిస్తునట్లు తళతళా మెరుస్తూంది.

నేనాశ్చర్య సంభ్రమాలతో నోరు తెరచుకొని చూస్తుంటే ఆమె నవ్వుతూ "ఎందుకేలాగ ఆశ్చర్యపోతారు? ఈ నెక్లెసు ఎక్కడిదనా? నాస్నేహితురాలు లతపుట్టిన రోజు కానుక ఇచ్చింది. ఎవరో ఒకతనుగూడ దానినే ఎంచుకొన్నాడని షాపువాడు చెప్పేడట", అన్నది.

అప్రయత్నంగా నాచేతిలోని పొట్లాం జారి పడింది. ఆమెగుడ్లు వప్పగించి నావైపు చూస్తోంది. అరగంట కష్టపడి ఎంచిన నెక్లెసు, డబ్బులేక విడచిపెట్టిన ఆ అభాగ్యుడిని నేనే ఆమెకేం తెలుసు?


## అతిమూత్ర వ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా 'చక్కెర పోవుట' అతిమూత్ర వ్యాధి అంటారు. (DIABETES) ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమాతుంటారు. దీనికి డాక్టరు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము ఉన్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర, ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేలకువేల మంది మృత్యుముఖంనుండి బైటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవరోజు నుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక ఇస్తుంది. దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరములేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్ళల బుడ్డి ఖరీదు రూ. 6-12-0. ప్యాకింగు పోస్టేజి ఉచితము.

# VENUS RESEARCH LABORATORY (K. J.)

**(T. D.) P. B. No. 587 : : CALCUTTA-1.**